Hindu 6/5/2017

# 'IoT constitutes the backbone of smart cities'

## 'Cognitive agents' all set to drive the digital transformation, say experts

STAFF REPORTER
VIJAYAWADA

Leaving behind the first industrial revolution that swept the western world more than 250 years ago, when the production equipment used to be powered by steam and water, the world has become a rapidly evolving 'digital' landscape.

These are the days of the hugely popular Internet of Things (IoT), Social Media, Mobile, Analytics and Cloud (SMAC), machine learning and so on which are 'connecting' not only people but devices around them in a manner that is hitherto unimagined, eventually leading to the transformation of cities into 'smart' ones, said speakers at a national symposium on 'Smart cities - challenges and opportunities' organised here on Friday by A.P. State Skill Development Corporation (APSSDC), Information Technology Association of Andhra Pradesh (iTAAP) and Efftronics Systems Private Limited (ESPL).



**Honing skills:** IT Association of Andhra Pradesh Secretary Sreedhar Kosaraju and APSSDC chief advisor P. Trimurthy exchanging copies of MoU in Vijayawada on Friday. • CH.VIJAYA BHASKAR

Giving a perspective on the smart cities programme, iTAAP president Ravi Eswarapu and ESPL executive managers D. Anvesh and S. Bhavani Sankar said from advanced robotics to pioneering inventions like Amelia, a virtual employee created by a leading IT and business process automation company based in the U.S., it was all going to be a combination of descriptive, diagnostic, predictive and prescriptive analytics to breach the frontiers of science and technology the digital way.

Minister for Law and Justice Kollu Ravindra said the Fibrenet project taken up by the State government was poised to play a crucial role in the development of smart cities and called for a collaborative effort to achieve the goals thereof.

INDUSTRY READINESS

# APSSDC inks MoU with iTAP for skill development



An MoU between APSSDC and iTAP for skill development being reached in Vijayawada on Friday | EXPRESS

**EXPRESS NEWS SERVICE**
@ Vijayawada

IN a bid to promote technical skills among the youth and make them industry-ready, the Andhra Pradesh State Skill Development Centre (APSSDC) has entered into an MoU with the Institute of Taxation and Accounting Professionals (iTAP).

The MoU was signed in the presence of Minister for Skill Development Kollu Ravindra and iTAP president R Venkateswara Rao at the inaugural session of a two-day national symposium 'Smart Cities - Challenges and Opportunities' began here on Friday.

Speaking on the occasion, Venkateswara Rao said that cities were engines of economic growth. "It is anticipated that 40 per cent of India's population will live in cities by 2030. There is a need for sustainable smart cities to transform the lives and living conditions of the citizens in the country. Smart cities will have to provide quality and affordable housing and cost-efficient physical, social and institutional infrastructure," he said.

iTAP Amaravati Chapter vice-president and Efftronics managing director D Ramakrishna stressed the need to create awareness among government, industry and academia about various challenges and opportunities available in smart cities with latest technological trends like internet of things (IoT), artificial intelligence (AI), machine learning (ML), big data, analytics and mobile applications.

APSSDC founder K Lakshminarayana explained how to build safe and secure city and how to use waste as a resource.

Presenting his paper 'Waste to Wealth - Refuse to Resource - Trash to Cash', he talked about integrated townships, e-governance and citizen services, waste management, water, energy and mobility. He also dwelt upon the monitoring and evaluation of smart cities for increasing efficiency, effectiveness and impact.

On the second day of the symposium, City Police Commissioner Gautam Sawang will deliver the keynote address.

Subjects such as employment and opportunities in smart cities, sanitation, clean and disease-free India, building sustainable urban environment and building new energy society will be discussed at the meet.

స్మార్ట్ నగరాలతో యువతకు

# అపార అవకాశాలు

- అందిపుచ్చుకునేందుకు యువత సిద్ధం కావాలి
- స్మార్ట్ సిటీస్ జాతీయ సదస్సులో న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర



స్మార్ట్ సిటీస్ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

**కార్పొరేషన్, ఆంధ్రప్రభ ప్రతినిధి :** స్మార్ట్ సిటీస్‌లో ప్రభుత్వం పలు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుబాటులోకి రానున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకొనేందుకు యువత సిద్ధం కావాలని రాష్ట్ర న్యాయ, నైపుణ్యాభివృద్ధి యువజనసర్వీసుల శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. 'స్మార్ట్ నగరాలు - అవకాశాలు - సవాళ్లు'అనే అంశంప ఐటీ అసోసియేషన్ ఆఫ్

- మిగతా 2లో




ఎలక్ట్రానిక్స్ సంస్థల మధ్య అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

ఈనాడు 6/5/2017

# ఉపాధి అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి: మంత్రి కొల్లు

**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** ఆకర్షణీయ నగరాలు అందుబాటులోకి రానున్న తరుణంలో వచ్చే అపారమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి యువత సన్నద్ధం అవ్వాలని రాష్ట్ర నైపుణాభివృద్ధి, న్యాయ, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం విజయవాడ పార్క్యాన్ మురళి పార్కులో 'ఆకర్షణీయ నగరాలు.. అవకాశాలు సవాళ్లు ' అనే అంశం పై ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి సదస్సును మంత్రి జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ యువత నైపుణ్యాలను వృద్ధి చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. స్వచ్ఛభారత్ మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సీఎల్ వెంకట్రావు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంచాలకులు డాక్టర్ కె.లక్ష్మీనారాయణ , ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ అధ్యక్షుడు రవి ఈశ్వరప్ప, ఉపాధ్యక్షుడు, ఎఫ్‌ట్రానిక్స్ ఎండీ రామకృష్ణ, ట్రాఫిక్ డీసీపీ కాంతి రాణా, భారతీయ రైల్వే మాజీ అధికారి సాంబిరెడ్డి, అమరావతి మెట్రోకు చెందిన జయమన్మధరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకర్షణీయ నగరాలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను వృద్ధి చేయడానికి అవసరమైన పారిశ్రామిక శిక్షణావకాశాల కల్పనకు సంబంధించి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎఫ్‌ట్రానిక్స్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.




ఎఫ్‌ట్రానిక్స్ ఎండీ రామకృష్ణకు ఒప్పందం పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర న్యాయ, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, డాక్టర్ సీఎల్ వెంకట్రావు

# అవకాశాలు అందిపుచ్చుకోండి

- ★ మంత్రి కొల్లు రవీంద్ర
- ★ 'స్మార్ట్ నగరాలు అవకాశాలు - సవాళ్లు'పై జాతీయ సదస్సు ప్రారంభం

విజయవాడ (ఎడ్యుకేషన్), మే 5: రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో యువతీ యువకులు స్మార్ట్ నగరాల రంగంలో అందుబాటులోకి రానున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధం కావాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, న్యాయం, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. 'స్మార్ట్ నగరాలు అవకాశాలు - సవాళ్లు' అనే అంశంపై ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏపీ) నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయ సదస్సులో తొలిరోజు శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ నగరాలకు కావాల్సిన నైపుణ్యాలను వృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. ఎల్ ఈడీ దీపాలు, ఫైబర్‌నెట్ అనుసంధానం, ముఖ్యమంత్రి డాష్‌బోర్డు వంటి స్మార్ట్ ఉపకరణాలను ఉపయోగించడంలో రాష్ట్రం ముందుందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే సదస్సును నిర్వహిస్తున్న ఐటీఏపీకి అభినందనలు తెలిపారు.





సదస్సులో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర. మంత్రి సమక్షంలో ఏపీఎస్సెస్‌డీసీ, ఎఫ్ట్రానిక్స్ సంస్థల మధ్య అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్సెస్‌డీసీ), ఐటీఏపీల మధ్య, స్మార్ట్ నగరాలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను వృద్ధి చేయడానికి అవసరమైన పారిశ్రామిక శిక్షణావకాశాల కల్పనకు సంబంధించి ఏపీఎస్సెస్‌డీసీ, ఎఫ్ట్రానిక్స్ సంస్థల మధ్య అవగాహనా ఒప్పందంపై మంత్రి సమక్షంలో సంతకాలు చేశారు.

ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏపీ) అధ్యక్షుడు రవి ఈశ్వరపు మాట్లాడుతూ కొత్త రాష్ట్రంలో ఐటీ సంస్థలు, నైపుణ్యాల వృద్ధికి, సమన్వయానికి తమ సంఘం పని చేస్తోందని వివరించారు. సమాచార సాంకేతిక రంగంలో అభివృద్ధి మౌలిక సౌకర్యాలు, వనరులు కన్నా ఎక్కువగా మానవ నైపుణ్యాల మీద ఆధారపడి ఉంటుందన్నారు.

ఐటీఏపీ అమరావతి శాఖ ఉపాధ్యక్షులు, ఎఫ్ట్రానిక్స్ ఎండీ రామకృష్ణ మాట్లాడుతూ పౌరులు నిర్భయంగా, ఉచితంగా తగిన వాస్తవ సమాచారాన్ని పొంది, దాని ద్వారా నిర్ణయాలను వేగంగా సమర్థవంతంగా తీసుకొనేందుకు అవకాశం కల్పించే వ్యవస్థతో కూడిన నగరాలే స్మార్ట్ నగరాలని వివరించారు. ఈ నగరాల్లో పౌర జీవనం సుఖవంతమే కాక, ఆనందమయం అవుతుందని వివరించారు. ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (కృత్రిమ మేధస్సు), మెషీన్ లెర్నింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ లాంటి అత్యాధునికమైన సాంకేతికతల కారణంగా, స్మార్ట్ నగరాల రంగంలో లభించనున్న ఎన్నో రకాల అవకాశాలు, సవాళ్ల గురించి ప్రభుత్వ, పారిశ్రామిక, విద్యా రంగాల వారికి తగినంత అవగాహన కల్పించడానికి ఈ రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ సెంటర్ (ఏపీఎస్సెస్‌డీసి) సంస్థాపకులు కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాచార సాంకేతిక వృద్ధిలో అనూహ్యమైన వేగం మానవ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అవసరమైందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయంతో సహా వివిధ ఉద్యోగ అవకాశాలన్నీ సమాచార సాంకేతికత మీద ఆధారపడి ఉంటాయన్నారు. కొత్త రాష్ట్రంలో విద్యార్థులను, విద్యా సంస్థలను నైపుణ్య రంగంలో కొత్త మార్పులకు సిద్ధం చేయడానికి, విద్యావ్యవస్థను పునర్నిర్మించడానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులను కేవలం ఉపాధి నైపుణ్యాలు కలిగిన వారిగా మాత్రమే కాక, కీలక సాంకేతిక మేధోపరమైన నిర్ణయాలు తీసుకోగల ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దడానికి విద్యావ్యవస్థకు సంబంధించిన మేధావులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఐటీ రంగంలో రానున్న అనూహ్యమైన అభివృద్ధిని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఆలోచనా విధానాలను మార్చుకోవాలని సూచించారు. కొత్త ప్రపంచంలో అన్ని రకాల నైపుణ్యాలు, మేధోశక్తులు కల విద్యార్థులకూ అద్భుతమైన అవకాశాలున్నాయని వివరించారు. ఇది సాధ్యమైనప్పుడే స్మార్ట్ నగరాలు ఆనంద నిలయాలు మారతాయన్నారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## స్మార్ట్ సిటీపై జాతీయ సదస్సు ప్రారంభ సభలో మంత్రి కొల్లు



స్మార్ట్ సిటీ ప్రారంభ సభలో మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

రాష్ట్ర ప్రభుత్వ మద్దతులో యువతీ, యువకులు స్మార్ట్ నగరాల రంగంలో అందుబాటులోకి రానున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధం కావాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, న్యాయం, యువజన సేవలు క్రీడలు, ప్రవాస సాధికారిత శాఖా మంత్రి కొల్లు రవీంధ్ర అన్నారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏపీ) ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ ఫార్ట్యూన్ మురళీ హోటల్ నందు స్మార్ట్ నగరాలు అవకాశాలు - సవాళ్లు అనే అంశంపై రెండురోజుల జాతీయ స్థాయి సదస్సును మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ నగరాలకు కావాల్సిన నైపుణ్యాలను వృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే సదస్సు నిర్వహిస్తున్న ఐటీఏపీకి అభినందనలు తెలిపారు. రాష్ట్ర యువతలో స్మార్ట్ నగరాలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను వృద్ధి చేయడమే లక్ష్యంగా ఎపి స్కిల్ డెవలప్‌మెంట్, ఐటీఎ ఏపీల మధ్య, అలాగే స్మార్ట్ నగరాలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను వృద్ధి చేయడానికి అవసరమైన పారిశ్రామిక శిక్షణావకాశాల కల్పనకు సంబంధించి ఎల్క్ట్రానిక్స్ సంస్థల మధ్య అవగాహనా ఒప్పందంపై మంత్రి సమక్షంలో సంతకాలు చేశారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏపీ) అధ్యక్షులు రవి ఈశ్వరరావు మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో సమాచార సాంకేతికత పౌర జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనున్న నేపథ్యంలో కొత్త రాష్ట్రంలో ఐటీ సంస్థలు, నైపుణ్యాల వృద్ధికి, సమన్వయానికి తమ సంఘం పని చేస్తుందన్నారు. ఐటీఏపీ అమరావతి శాఖ

విశాలాంధ్ర 6/5/2017

# యువతకు అపార అవకాశాలు

మంత్రి కొల్లు రవీంద్ర



**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట)** : రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యువతీ యువకులు స్మార్ట్ నగరాల రంగంలో అందు బాటులోకి రానున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధం కావాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, న్యాయ, యువజన, క్రీడలశాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఐటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'స్మార్ట్ నగరాలు -అవకాశాలు- సవాళ్లు' అనే అంశంపై హోటల్ మురళీ ఫార్చ్యూన్ పార్క్‌లో శుక్రవారం నిర్వహించిన జాతీయస్థాయి సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్మార్ట్ నగరాలకు కావాల్సిన నైపుణ్యాలను వృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్టానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఎల్ఈడీ దీపాలు, ఫైబర్‌నెట్ అనుసంధానం, ముఖ్యమంత్రి డాష్‌బోర్డు వంటి స్మార్ట్ ఉపకరణాలు ఉపయోగించడంలో రాష్ట్రం ముందుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే సదస్సును నిర్వహిస్తున్న ఐటీఏపీకి అభినందనలు తెలిపారు. రాష్ట్ర యువతలో స్మార్ట్ నగరాలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను వృద్ధి చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఏపీఎస్సెస్‌డీసీ), ఎఫ్‌ట్రానిక్స్ సంస్థల మధ్య అవగాహనా ఒప్పందాలపై మంత్రి సమక్షంలో సంతకం చేశారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు (ఐటీఏపీ) ఈశ్వరపు రవి మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో సమాచార సాంకేతికత పౌర జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనున్న నేపథ్యంలో, కొత్త రాష్ట్రంలో ఐటీ సంస్థలు, నైపుణ్యాల అభివృద్ధికి, సమన్వయానికి తమ సంఘం పనిచేస్తుందని తెలిపారు. సమాచార సాంకేతిక రంగంలో అభివృద్ధి మౌలిక సౌకర్యాలు, వనరుల కన్నా మానవ నైపుణ్యాల మీద ఆధారపడి ఉంటుం దన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఏపీఎస్సెస్‌డీసీ) సంస్థాపకులు డాక్టర్. కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయంతో సహా వివిధ ఉద్యోగ అవకాశాలన్నీ సమాచార సాంకేతికత మీద ఆధారపడి ఉంటాయన్నారు. కొత్త రాష్ట్రంలో విద్యార్థులను, విద్యాసంస్థలను నైపుణ్యరంగంలో కొత్త మార్పులకు సిద్ధం చేయడానికి, విద్యావ్యవస్థను పునఃనిర్మించడానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కృషి చేస్తుందన్నారు.